www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి
TELANGANA RISING
CURE - PURE - RARE



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:71 TUESDAY ,JULY 21,2026 PAGES: 8 COST: 4 /-
ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 71 మంగళవారం 21 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్



### అయోధ్య రామమందిరం విరాళాల లెక్కింపుపై
## ట్రస్ట్ కీలక నిర్ణయం

హంసకలం వార్త : అయోధ్య రామమందిరానికి భక్తుల నుంచి అందుతున్న విరాళాల లెక్కింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆలయ విరాళాల (కానుకల) లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల మిగతా2లో

## కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్



- ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్

హంసకలం వార్త

నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన మిగతా2లో




## బీఆర్ఎస్ లోనే కొనసాగుతా

హంసకలం వార్త : పార్టీ మారుతున్నారనే ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇటీవల తన పార్టీ మార్పుపై సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వస్తున్న వార్తలకు ఆయన చెక్ పెట్టారు. మిగతా2లో



## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

-నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ
-విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
-ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉధృతమయ్యాయి.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు
## దరఖాస్తు చేసుకోవాలి

వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం..
రూ.5లక్షల సహాయం అందజేస్తాం..
ఇంటి స్థలంలేని పేదల కల నెరవేరుస్తాం..
పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారు..



హంసకలం వార్త : క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే మిగతా2లో

## గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

### రైతులకు మంత్రి తుమ్మల పిలుపు..



హంసకలం వార్త : కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని మిగతా2లో


## కొణిజర్ల మండలంలో రూ.300 కోట్ల గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమ ప్రారంభం

- వ్యవసాయ రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం
- రైతు ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హంసకలం వార్త :ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ పరిశ్రమ ప్రారంభం ద్వారా ఖమ్మం జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడను న్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎం మిగతా2లో

## బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు




హంస కలంవార్త : శంషాబాద్ మండలం, బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బహదూర్‌గూడ భూముల్లో ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాలు తమవేనంటూ నలుగురు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో లంచ్ మోషన్ మిగతా2లో



## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌చుక్

హంస కలంవార్త : ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ 2లో

## మహిళా అధికారిణిపై వేధింపుల కేసు..

- ఐపీఎస్ శిక్షణలో లైంగిక వేధింపుల కేసు.. ట్రైనీ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం
- హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో విషం తాగి అపస్మారక స్థితిలోకి
- అంతకుముందు తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని సోషల్ మీడియాలో పోస్ట్
- పోలీస్ కానిస్టేబుల్‌గా జీవితం ప్రారంభించి ఐపీఎస్‌కు ఎంపికైన ఉదయ్ కృష్ణారెడ్డి
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హంసకలం వార్త : హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్‌వీపీఎన్‌పీఏ)లో శిక్షణ పొందుతున్న ఐపీఎస్ ట్రైనీ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. తనతో పాటు శిక్షణ పొందుతున్న ఓ మహిళా అధికారిణిని లైంగికంగా వేధించారన్న ఆరోపణలపై కేసు నమోదైన మరుసటి రోజే ఈ ఘటన చోటుచేసుకుంది. మోతీనగర్‌లోని మిగతా2లో



# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

నీట్–యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో సమూల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వారు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

# అయోధ్య రామమందిరం విరాళాల లెక్కింపుపై ట్రస్ట్ కీలక నిర్ణయం

ఇకపై ఆలయ విరాళాల (కానుకల) లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల రూపంలో వస్తున్న నగదు, బంగారు, వెండి కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించడం ట్రస్ట్ సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కీలక మార్పులు చేపట్టారు.

**కొత్త లెక్కింపు విధానం – ముఖ్యాంశాలు:**

SBI పర్యవేక్షణ: విరాళాల లెక్కింపు మొత్తం నిపుణులైన ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో, పూర్తి భద్రత నడుమ జరుగుతుంది. పెరిగిపోతున్న కానుకల నిల్వలను దృష్టిలో ఉంచుకుని, రోజుకు 12 గంటల పాటు లెక్కింపు ప్రక్రియను కొనసాగించనున్నారు. ఈ 12 గంటల లెక్కింపు నిరంతరాయంగా సాగేందుకు వీలుగా సిబ్బందిని రెండు షిఫ్టులుగా విభజించారు. బాలరాముడి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. కానుకల పెట్టెలు (హుండీలు) అతి తక్కువ సమయంలోనే నిండిపోతుండటంతో, సాంప్రదాయ పద్ధతిలో లెక్కింపు ఆలస్యమవుతోంది. ట్రస్ట్ వర్గాల సమాచారం ప్రకారం ఈ కొత్త వ్యవస్థ ద్వారా లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, అత్యంత వేగంగా, పారదర్శకంగా నగదును బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడానికి వీలవుతుంది. డిజిటల్ లెక్కింపు యంత్రాలను కూడా ఇందుకోసం పెద్ద ఎత్తున వినియోగించనున్నారు.

# కొణిజర్ల మండలంలో రూ.300 కోట్ల గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమ ప్రారంభం

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ పరిశ్రమ ప్రారంభం ద్వారా ఖమ్మం జిల్లా వ్యవసాయ,పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ,ఖమ్మం వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల్లో రైతులకు అధిక దిగుబడి,మెరుగైన ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ సాగుకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎల్‌నినో,వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులకు స్థిరమైన ఆదాయం అందించే కమర్షియల్ పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.45 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.దేశంలో పామ్ ఆయిల్ వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు మలేషియా,ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతులపై ఆధారపడుతున్నామని,భవిష్యత్తులో దేశ అవసరాలను స్వదేశీ ఉత్పత్తితో తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం వివరించారు.కొణిజర్లలో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ ద్వారా భవిష్యత్తులో దేశానికి అవసరమైన ఆయిల్ పామ్ విత్తనాలను కూడా ఇక్కడి నుంచే అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.113 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సమగ్ర పరిశ్రమలో సీడ్ జెనెటిక్స్,సీడ్ గార్డెన్,నర్సరీ, పరిశోధన అండ్ అభివృద్ధి (ఆర్ అండ్ డి),మిల్లింగ్,రిఫైనింగ్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారని తెలిపారు.దీని ద్వారా ఈ ప్రాంతం ఆగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు.రైతు కేవలం పంట పండించే స్థాయిలోనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు, కమర్షియల్ వ్యవసాయం వైపు అడుగులు వేస్తేనే "రైతే రాజు" అనే భావన నిజమైన అర్థంలో సాకారమవుతుందని భట్టి విక్రమార్క అన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా సహా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు,రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం.. రైతులకు మంత్రి తుమ్మల పిలుపు..

ఖమ్మం జిల్లా: కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం..**

క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, LIG ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

**రూ.5లక్షల సహాయం అందజేస్తాం..**

వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. జఖ=జులో మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు.

**ఇంటి స్థలంలేని పేదల కల నెరవేరుస్తాం..**

ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ఫ్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.

**పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారు..**

చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## బహదూర్‌గూడ భూములపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు సోమవారం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాల భూమిలో పిటిషనర్లు 30 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. పిటిషనర్లుగా ఉన్న నలుగురు రైతుల పాస్ పుస్తకాల్లో అధికారుల సంతకాలు లేవని, కొన్నేళ్లుగా అక్కడ వ్యవసాయం చేస్తున్నారు కాబట్టే తమ భూమి అంటున్నారని ఆయన హైకోర్టుకు తెలిపారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నలుగురు రైతుల భూముల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.

## బీఆర్ఎస్ లోనే కొనసాగుతా: ఎమ్మెల్యే మల్లారెడ్డి

పార్టీ మారుతున్నారనే ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇటీవల తన పార్టీ మార్పుపై సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వస్తున్న వార్తలకు ఆయన చెక్ పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్లారెడ్డి.. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై తనకు పూర్తిగా విశ్వాసం ఉందన్నారు. పార్టీ బలోపేతం కోసం గతంలో ఎలా పనిచేశానో, ఇకముందు కూడా అదే విధంగా పనిచేస్తానని తెలిపారు.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

నీట్–యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

## దీక్ష విరమించిన సోనమ్ వాంగ్‌చుక్

ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షను విరమించారు. సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం సోనమ్.. తన దీక్షను విరమించారు. దీంతో గత 23 రోజులుగా ఆయన చేస్తున్న దీక్ష ముగిసినట్లు అయింది. నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్, విద్యావ్యవస్థలోని లోపాలు నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారు. జూన్ 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆయన ఈ దీక్ష ప్రారంభించారు. అయితే ఢిల్లీ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద ఆయన చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆయన్ని సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా ఆయన తన దీక్షను కొనసాగించారు. సోనమ్ ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఆదివారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. కాక్రోచ్ పార్టీ జులై 20వ తేదీన చేపట్టిన చలో పార్లమెంట్ యాత్రకు కూడా ఆయన మద్దతు ప్రకటించిన విషయం విదితమే.

## మహిళా అధికారిణిపై వేధింపుల కేసు..

మోతీనగర్‌లోని తన బంధువుల నివాసంలో ఉదయ్ కృష్ణారెడ్డి విషపూరిత పదార్థం సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. బంధువులు వెంటనే అతడిని ఎస్ఆర్ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

**ఆరోపణలు అవాస్తవం అంటూ సోషల్ మీడియా పోస్ట్**

ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి ముందు ఉదయ్ కృష్ణారెడ్డి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. తనపై వచ్చిన ఫిర్యాదులు, పుకార్లన్నీ నిరాధారమైనవని, వాటిలో ఎలాంటి నిజం లేదని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలను ప్రసారం చేయాలని మీడియాను కోరారు.

**బాధితురాలి ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు**

30 ఏళ్ల మహిళా ఐపీఎస్ ట్రైనీ అధికారిణి ఆదివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు. జూన్ 23 నుంచి జులై 10 మధ్య శిక్షణ సమయంలో అతను తనను లైంగికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. వాట్సాప్ ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, తోటి ట్రైనీల ముందు తన గురించి తప్పుడు ప్రచారం చేయడం, మరో ట్రైనీతో తనకు లైంగిక సంబంధం అంటగట్టడం వంటివి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్ లాక్కుని, పాస్‌వర్డ్ చెప్పాలంటూ బెదిరించి, వ్యక్తిగత సందేశాలను చూశాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తనకు తెలియకుండా తన ప్రైవేట్ వీడియోను రికార్డ్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసే ఉద్దేశంతో దాన్ని తన భర్తకు పంపాడని ఆమె తన ఫిర్యాదులో వివరించారు.

**పోలీసుల కేసు నమోదు.. దర్యాప్తు**

బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2) లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జు, 67గూ కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన తర్వాత ఉదయ్ కృష్ణారెడ్డి పోలీస్ అకాడమీ నుంచి వెళ్లిపోయి బంధువుల ఇంట్లో ఆత్మహత్యకు ప్రయత్నించారు.

# హైకోర్టు స్టే ఉన్నా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు

-దీని వెనకాల రాజకీయ నాయకుల అస్సాం ఉందని కూడా ఆరోపణలు వస్తున్నాయి

-సర్వే నెం. 336 ప్రభుత్వ భూమిపై మళ్లీ ఆక్రమణ ప్రయత్నం.. తక్షణ చర్యలకు స్థానికుల డిమాండ్

( జూలై - 20- హంస కలంవార్త )





కూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేజ్--2, సర్వే నెం. 336లిలో ఉన్న ప్రభుత్వ భూమిపై హైకోర్టు స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. పలుమార్లు రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టినప్పటికీ మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికుల వివరాల ప్రకారం, 2017లో అస్లాంలి దాఖలు చేసిన రిట్ నెం. 81లిలో తదితరులపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో సంబంధిత భూమిపై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.ఫిర్యాదుదారుల కథనం ప్రకారం, 2017లో కూకట్‌పల్లి రెవెన్యూ శాఖలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అశ్విన్‌లి తన విధుల్లో ఉన్న సమయంలో వివాదాస్పద స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేసినట్లు వారు పేర్కొంటున్నారు. అనంతరం, అదే వివాదాస్పద ప్లాట్‌ను విక్రయించినట్లు వారు ఆరోపిస్తున్నారు. హైకోర్టు స్టే అమల్లో ఉండగానే ఈ లావాదేవీ జరిగినట్లు కూడా వారు పేర్కొంటున్నారు.ఫిర్యాదుదారులు మరియు వారి సహచరుల పేర్లను కూడా ప్రస్తావిస్తూ, వివాదాస్పద స్థలంలో కొనసాగుతున్న నిర్మాణ కార్యకలాపాల్లో వారి ప్రమేయం ఉందని ఆరోపించారు. ఈ ఆరోపణలు న్యాయ స్థానంలో నిర్ధారించబడలేదు. సంబంధిత వ్యక్తులకు తమ వాదన వినిపించే హక్కు ఉంది. స్థానికుల ప్రకారం, ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు అందజేయగా అధికారులు గతంలో పలుమార్లు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అయినప్పటికీ ప్రతి సారి రాత్రి వేళల్లో మళ్లీ నిర్మాణాలు ప్రారంభమవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలను వ్యతిరేకిస్తున్న వారిపై తప్పుడు పోలీసు కేసులు నమోదు చేయించడం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అంశంపై జిల్లా యంత్రాంగం, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ మరియు సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, హైకోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ప్రభుత్వ భూముల పరిరక్షణ, న్యాయస్థానాల ఆదేశాల అమలు, అక్రమ ఆక్రమణల నియంత్రణలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# జయ శంకర్ కాలనీ ఫేస్ 2 లో నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యుల సన్మాన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

( జూలై - 20- హంస కలంవార్త )

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీ ఫేస్ 2 నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ ఎన్నికైన సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కాలనీలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా డీసీసీ సెక్రటరీ సత్తూరి శిరీష , సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ హాజరై నూతనంగా ఎన్నికైన కాలనీ ప్రెసిడెంట్ ని మరియు అసోసియేషన్ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జయశంకర్ కాలనీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మీపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాలనీవాసుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలని, అదేవిధంగా కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, కాలనీ ప్రెసిడెంట్




మహమ్మద్ రఫీ, రాజమణి, కె.విజయ్ కుమార్, ఐ.అంజలి, శివరాం, ప్రభాకర్, శాంతి, శ్యామ్, వినోద్, విజయలక్ష్మి కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు సమన్వయమే కీలకం: సైబరాబాద్ సీపీ

-గోల్కొండ రిసార్ట్‌లో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో సరిహద్దు నేరాల సమన్వయ సమావేశం

( జూలై - 20- హంస కలంవార్త )






సరిహద్దు ప్రాంతాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో గోల్కొండ రిసార్ట్‌లో బోర్డర్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ, సంగారెడ్డి, మెదక్, తదితర సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, సరిహద్దు ప్రాంతాల్లో జరిగే నేరాలను అరికట్టడంలో పోలీసు శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన సమాచార మార్పిడి, సంయుక్త కార్యాచరణ అత్యంత కీలకమని అన్నారు. ఒక కమిషనరేట్ లేదా జిల్లా పరిధిలో నేరానికి పాల్పడి మరో ప్రాంతానికి పారిపోయే నేరస్థులను గుర్తించి, త్వరితగతిన పట్టుకోవడానికి పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాలు, సైబర్ నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించాలని, ప్రతి సరిహద్దు పోలీసు యూనిట్ పరస్పరం సమాచారాన్ని వెంటనే పంచుకుంటూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT), స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాల అధికారులు తమ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, నేరాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చి, కార్యాచరణ ప్రణాళికలు మరియు అమలు వ్యూహాలను సమావేశంలో వివరించారు. రౌడీ షీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై సమాచార మార్పిడి, సంయుక్త చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తక్షణ సమాచార వినిమయం, మిస్సింగ్ వ్యక్తులు, గుర్తుతెలియని మృతదేహాల వివరాల భాగస్వామ్యం, సీసీటీవీ కవరేజ్ విస్తరణ, సైబర్ నేరాలపై సమన్వయం, వీఐపీ బందోబస్తు, మతపరమైన పండుగలు, భారీ కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, సామాజిక ఉద్రిక్తతల నివారణ, సహజ విపత్తుల సమయంలో సంయుక్త చర్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డావిస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ ఐ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ (క్రైమ్స్) ముత్యం రెడ్డి, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) వై.వి.ఎస్. సుధీంద్ర, డీసీపీ (మహిళా, శిశు భద్రత విభాగం) సృజన కరణం, డీసీపీ (సైబర్ క్రైమ్స్) పుష్ప, రోడ్ సేఫ్టీ విభాగం అధికారులు, మెడ్చల్ ఎస్వోటీ (SOT) డీసీపీ, ఎస్వోటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ--2 రవికుమార్, వివిధ సరిహద్దు కమిషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# (SIR) ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అత్యంత ముఖ్యమైన ఎన్నికల ప్రక్రియ.

-ప్రతి అర్హుడైన పౌరుడు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పిలుపునిచ్చారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ..

( జూలై - 20- హంస కలంవార్త )

శేరిలింగంపల్లి నియోజకవర్గం అంజయ్య నగర్ మరియు సిద్దిక్ నగర్ నందు నిర్వహిస్తున్న (SIR) కార్యక్రమంలో స్థానిక ప్రజలు,డివిజన్ నాయకులు మరియు ప్రజలతో కలిసి పరిశీలించారు..

-ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:

అనేది ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా పునఃసమీక్ష కార్యక్రమంలో ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు,"SIR" ద్వారా అర్హులైన ప్రతి పౌరుని పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం,తప్పులను సరిదిద్దడం మరియు జాబితాను నవీకరించడం జరుగుతుందని 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించడం

-ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు..



నేను శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను,మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి,పేరు లేకపోతే వెంటనే నమోదు చేసుకోండి,వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే సవరించుకోండి,అలాగే మీ కుటుంబ సభ్యులు, బంధువులు,పొరుగువారు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా చైతన్యం కల్పించండి అని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు విక్రమ్ చారి,నందన్న,ఫాజిల్,బ్రహ్మానంద రెడ్డి, కొండల్ రెడ్డి,కృష్ణ గౌడ్,చెన్నయ్య సాగర్,వినోద్ యాదవ్,సురేష్ సాగర్,ప్రసాద్ రెడ్డి,నర్సిములు,భరత్ రెడ్డి,యూత్ నాయకులు శివ గౌడ్,రాజ్ కుమార్, చిరంజీవి,రవి సాగర్,నర్సింహ,విజేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు శ్రీమతి భాగ్యలక్ష్మి,లక్ష్మి బాయి తదితరులు పాల్గొన్నారు..

# కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలనగర్ డివిజన్‌లో పులి శివా గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

( జూలై - 20- హంస కలంవార్త )



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుసంధానమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పులి శివా గౌడ్‌తో పాటు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బండి రమేష్ అభినందించారు. బాలనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, తూము వేణు, రామ్మోహన్, మదన్మోహన్, శ్రీకాంత్ గౌడ్, మరియు యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

-మేడ్చల్ మల్కాజిగిరి ఐడిఓసిలో ఘనంగా 'ప్రజావాణి'

-84 అర్జీలు స్వీకరణ





( జూలై - 20- హంస కలంవార్త )

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (IDOC) సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఐఏఎస్ అధ్యక్షతన జిల్లా రెవెన్యూ అధికారి (DRO) మాలతి గారితో కలిసి 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో పాటు పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి కలెక్టర్ స్వయంగా వినతులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 84 అర్జీలు దాఖలయ్యాయి. అనంతరం కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా అందరి దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై జేఎన్టీయూ ఎన్ ఎస్ యు ఐ



( జూలై - 20- హంస కలంవార్త )

కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కూకట్ పల్లి నియోజకవర్గంలోని జేఎన్టీయూ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీని జేఎన్టీయూ కాలేజీ నుండి ఫోరమ్ మాల్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ ఎమ్మెల్సీ లి బల్మూరి వెంకట్‌లి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లి గొట్టుముక్కల వెంకటేశ్వరరావు GVR* తదితరులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

( జూలై - 20- హంస కలంవార్త )



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్



( జూలై - 20- హంస కలంవార్త )

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కాగా ప్రజావాణి మొత్తం 175 దరఖాస్తులు వచ్చాయి.వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.

**-డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాల్లోనూ ప్రజావాణి కొనసాగుతుందని,స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6,వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ,జడ్పీ సీఈవో వెంకట మాధవరావు,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత & స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

-ప్రజావాణి పిర్యాదుల సంఖ్య : 91




( జూలై - 20- హంస కలంవార్త )

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ చర్యలు తీసుకోబడునని చేయబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు.

-కలెక్టర్ చిత్రా మిశ్రా.

( జూలై - 20- హంస కలంవార్త )



ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రమిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

-"ఆపదలో అండగా... ఆర్టీసీ ఒకే కుటుంబం..!"

-"కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్"

-దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ. 90.85 లక్షల ఆర్థిక సాయం అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

( జూలై - 20- హంస కలంవార్త )





టీజీఎస్ ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాదని... వేలది మంది ఉద్యోగుల ఉమ్మడి కుటుంబమని రాష్ట రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు 'చేయూత' కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన రూ. 90,85,500 (తొంభై లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల రూపాయల) భారీ ఆర్థిక సహాయ చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ వై.నాగిరెడ్డి ల చేతుల మీదుగా దివంగత డ్రైవర్ సతీమణి హేమలత, కుమారుడు హేమంత్, కుమార్తె షాలినిలకు ఈ చెక్కును అందజేసి సంస్థ తరఫున పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన దివంగత కోల శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులందరూ అండగా నిలవడం వారి మానవత్వానికి నిదర్శనమన్నారు. శంకర్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో అర్ధరాత్రి వేళ స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అందులో భాగంగానే దివంగత శంకర్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తున్నామని, అలాగే ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేశామని ప్రకటించారు. గత ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ కార్మిక సంఘాలను ఎత్తివేసి, నిరంకుశంగా వ్యవహరించారని మంత్రి విమర్శించారు. అయితే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీలోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం నెలకు రూ. 300 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తోందని, ఈ పథకం వల్ల పనిభారం పెరిగినప్పటికీ సిబ్బంది ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లోనూ మహిళా ప్రయాణికుల కోసం కార్మికులు తమ సోదరులకు రాఖీ కట్టి మరీ విధులు నిర్వహించడం వారి నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ. 6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల సౌలభ్యం, కార్మికుల సంక్షేమం అనే మూడు ప్రధాన అంశాల ఆధారంగా సంస్థను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్మిక సంఘాల ఎన్నికల అనంతరం నలుగురు మంత్రులు, అధికారుల కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్టీసీ విలీన ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే క్యూర్ ఏరియా పరిధిలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మిస్తామని, గ్రామాల నుండి రాజధాని వరకు కొత్త రూట్లలో బస్సులు నడుపుతూ, మెట్రో మరియు వీమీా సర్వీసులతో ఆర్టీసీని అనుసంధానం చేసి రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీ పేదవాడి గుండె చప్పుడు అని, కాబట్టి యాజమాన్యం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి చర్యల్లో ఉద్యోగులంతా మరింత బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ తోటి ఉద్యోగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సంస్థలోని సిబ్బంది అంతా ఏకతాటిపైకి వచ్చి రూ. 90.85 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని అందించడం ఆర్టీసీ ఉద్యోగులలో ఉన్న అంతర్గత బంధానికి, పరస్పర సహకారానికి ఒక గొప్ప నిదర్శనమన్నారు. సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క ఉద్యోగికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక ఉద్యోగి కష్టంలో ఉంటే మొత్తం సంస్థ అండగా నిలవాలనే గొప్ప సంస్కృతి టీజీఎస్ ఆర్టీసీ సొంతమని, ఈ కార్యక్రమం ఆ విలువలను మరోసారి చాటిచెప్పిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కట్టుబడి ఉందని, సిబ్బందికి అవసరమైన భద్రత, శిక్షణ, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతర చర్యలు తీసుకుంటున్నామని ఎండీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని, ప్రతి డ్రైవర్, కండక్టర్ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు ఉద్యోగుల సంక్షేమం కూడా సమానంగా ముఖ్యమని యాజమాన్యం విశ్వసిస్తోందని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాము అందుబాటులో ఉంటామన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన, సురక్షితమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ టికెటింగ్, బస్సుల ఆధునీకరణ వంటి ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల క్రమశిక్షణ, సేవాభావం, టీమ్‌వర్క్ అత్యంత అవసరమని, ప్రతి ఉద్యోగి సంస్థ ప్రతిష్ఠను పెంచేలా ప్రజలకు సేవలు అందిస్తే టీజీఎస్ ఆర్టీసీ దేశంలోనే ఆదర్శవంతమైన ప్రజా రవాణా సంస్థగా ఎదుగుతుందని ఎండీ నాగిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. దివంగత కోల శంకర్ సతీమణి హేమలత మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాన్ని నిలబెడుతున్న ఆర్టీసీ ఉద్యోగులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న తన భర్త శంకర్‌గౌడ్ కోరికను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (EDs) సిహెచ్. వెంకన్న, రాజశేఖర్, సోలోమన్, ఏచూరి శ్రీధర్, ఫైనాన్షియల్ అడ్వైజర్ (FA) శ్రీమతి విజయపుష్ప, సీపీఎం శ్రీమతి ఉషాదేవి, సిటీఎం శ్రీమతి శ్రీదేవి, సీసీఓఎస్ శ్రీమతి ప్రభులత, సీఎంఈ జనీరెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు, పలువురు ఉన్నతాధికారులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

-నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన

( జూలై - 20- హంస కలంవార్త )

మల్లాపూర్ మండలం నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికగ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని



పేర్కొన్నారు.నడికుడగ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ రాంచందర్ , సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

-గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం సీపీ.

( జూలై - 20- హంస కలంవార్త )

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని,ఫిర్యాదులను



స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా ఫిర్యాదు దారులకు పోలీస్ శాఖపై మరింత భరోసా, విశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రజలు, బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం

-ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు
- ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష
-పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

( జూలై - 20- హంస కలంవార్త )

సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ - సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవ డంలోనూ వారు సమర్ధులేనని అన్నారు.



ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యా యత్నం పరిస్థితి విషమం

-కర్నాటకకు చెందిన 30 ఏళ్ల వివాహిత ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు
-సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఉదయ్



( జూలై - 20- హంస కలంవార్త )

హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక దాడి, వేధింపులకు పాల్పడిన ఘటనలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం చేశారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం అతడికి ఎస్సార్ నగర్‌లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపులు, దాడి చేసినట్లు వచ్చిన ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయనను ఎర్రగడ్డలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కర్నాటకకు చెందిన 30 ఏళ్ల వివాహిత ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెకు అసభ్యకర సందేశాలు పంపుతూ వేధించడంతో పాటు గదిలోకి లాక్కెళ్లి జుట్టు పట్టుకుని గొంతు నులిమి, మెడపై కత్తిపెట్టి బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే బాధితురాలి వ్యక్తిగత వీడియోను రికార్డు చేసి ఆమె భర్తకు పంపుతూ బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత లోని పలు తీవ్రమైన సెక్షన్లతో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, ప్రివిలేజ్ కమిటీ సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలించి ఆరోపణలు నిజమని నిర్ధారించడంతో ఉదయ్ కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. పోలీసులు నోటీసులు జారీ చేయగా, తనకు ఎలాంటి తప్పు లేదంటూ ఉదయ్ కృష్ణారెడ్డి ఇన్ స్టా స్టేటస్‌లో పేర్కొన్నట్లు సమాచారం.దయ్ కృష్ణారెడ్డి ఐపీఎస్ జర్నీ కూడా తెలుగు రాష్ట్రాల్లో చాలామందికి ఆదర్శంగా నిలిచిన వ్యవహారం.

-సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామానికి చెందిన ఉదయ్

తల్లిదండ్రులు లేకపోవడం తో నానమ్మ కూలిపనులు చేసి తెచ్చే డబ్బుతోనే వారి జీవనం సాగింది. ఆ కసితోనే 2013లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. అయితే ఓ సీఐ తోటివారి ముందు అవమానించడంతో 2018లో ఉద్యోగానికి రిజైన్ చేసి.. సివిల్స్ బరిలోకి దిగాడు. నాలుగుసార్లు విజయం దక్కకపోయినా పట్టుదలతో ఐదోసారి 360 ర్యాంకుతో ఐపీఎస్ సాధించాడు. త్వరలో పూర్తి స్థాయి పోలీస్ అధికారిగా బాధ్యతలు చేపట్టాల్సిన అతను ఇప్పుడు ఇలా ఆరోపణలతో ఆత్మహత్యాయత్నం వరకు వచ్చాడు

## పేషంట్లకు సేవలందించడంలోనే అపారమైన సంతృప్తి

-సీ.జీ.హెచ్.ఎస్ ఫార్మాసిస్ట్ లక్ష్మీ కౌసల్య



( జూలై - 20- హంస కలంవార్త )

డాక్టర్ అఫ్ ఫార్మసీ డిగ్రీ ద్వారామెడికల్ ప్రొఫెషనల్ గా పేషంట్లకు ఆరోగ్య సంరక్షణ సలహాలు ఇవ్వడం,ఔషధాలపై పూర్తి అవగాహన,భరోసా ఇవ్వడం, మందుల మోతాదులు, దుష్ప్రభావాలు, ఉపయోగించే పద్ధతి,నిల్వ విధానాలను ప్రతి రోగి కి వెల్లడించడంలోనే అసలైన అనుభూతి ,సంతృప్తి లభిస్తుందని సీ.జీ.హెచ్.ఎస్ ఫార్మాసిస్ట్ జి.లక్ష్మీ కౌసల్య పేర్కొన్నారు.గుంటూరు నగరంపాలెంలోని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి (సీ.జీ.హెచ్.ఎస్) విజయవాడ నుండి బదిలీపై వచ్చిన లక్ష్మీ కౌసల్య సోమవారం నూతన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గుంటూరు సీ.జీ.హెచ్.ఎస్ పరిధిలోని ఐదు జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నాణ్యమైన ఉత్పత్తులను సిఫార్స్ చేసి,అందించడమే తన లక్ష్యమన్నారు.ఇక్కడి డాక్టర్ల సలహాలు, సూచనలతో రోగులకు విలువైన సేవలు అందిస్తానని వెల్లడించారు.సీ.జీ.హెచ్.ఎస్ లోకల్ ఎడ్వైజరీ కమిటీ మెంబర్లు గుమ్మడి సీతారామయ్యచౌదరి,కట్టా వెంకటేశ్వర్లులు,నూతన ఫార్మాసిస్ట్ లక్ష్మీ కౌసల్యకు పుష్పగుచ్చం అందించి మాట్లాడుతూ..అత్యంత నైపుణ్యం,విశ్వసనీయత కలిగిన ఔషధ నిపుణులుగా రాణించాలని కోరారు. మందుల భద్రత,స్టాక్ నిర్వహణతో పాటు రోగులకు మందులను సరిగ్గా అందించాలని సూచించారు. తోలుత లక్ష్మీ కౌసల్య చీఫ్ మెడికల్ ఆఫీసర్లు కొండా నాగార్జున,దాసరి రమేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమ సుందరి,వైద్య సిబ్బంది సునీల్,పేరేశ్వరరావు,రామారావు తదితరులు లక్ష్మీ కౌసల్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్మూర్ లో హై టెన్షన్

-ఛలో అంకాపూర్ లో స్వల్ప ఉద్రిక్తత
-భారీగా పోలీసు బలగాల మోహరింపు

( జూలై - 20- హంస కలంవార్త )

ఆర్మూర్ మండలం అంకాపూర్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.ఎన్నికల సమయం లో ఆర్మూర్ నియోజక వర్గం నుండి పోటీచేసిన బీజేపీ అభ్యర్థి ఇచ్చిన మాట తప్పారని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.దీంతో ఆర్మూర్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.ఇరు పక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా లో రాజకీయ పర్వం వేడెక్కింది.2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయం లో ఆర్మూర్ నియోజక వర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన పైడి రాకేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో భాగంగా పలు హామీలిచ్చారు. రూపాయికే వైద్యం,ప్రతి గ్రామం లో స్వంత నిధులతో పది గృహాల నిర్మాణం లాంటి హామీలిచ్చారు.దిన్ని ఆసరాగా చేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే గా గెలుపొంది 30 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారు.అందులోభాగంగా ఆర్మూర్ మండలం అంకాపూర్ లో భారీ పోలీస్ బలగాలను మోహరించారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నీ హౌస్ అరెస్ట్ చేశారు.బీజేపీ శ్రేణులు అక్కడికి చేరుకోవడం తో కొద్దిపాటి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.పోలీసులు పలువురు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద బీజేపీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎవరిని అటు వైపు రాకుండా ఆంక్షలను అమలు చేశారు.ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసం వద్ద భారీ పోలీస్ బలగాలను మోహరించారు.రోజంతా టెన్షన్ వాతావరణం ఏర్పడింది.అధికారం లో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టి మళ్లిం చేందుకు నాటకం ఆడుతున్నారని ఆరోపించారు.ఆరు గ్యారంటీలు,420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ లో మాములు సామాన్యులను విద్యకు దూరం చేసే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ యత్నిస్తుందని పేర్కొన్నారు.అందుకు నిదర్శనం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీ రియంబర్స్మెంట్ అందించక పోవడమేన్నారు.గత పది సంవత్సరాలు అధికారం లో ఉన్న కేసీఆర్,నేడు రేవంత్ రెడ్డి లు వారి స్వార్థ ప్రయోజనాల కోసమే యత్నిస్తున్నారు తప్ప ప్రజల కోసం చేసింది తప్ప అని తెలిపారు.ప్రజల తరపున తన వంతు. బాధ్యతగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం



నేరమా అని పేర్కొన్నారు.30 నెలల పాలనలో ఆర్మూర్ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధుల చర్చకు సిద్ధమా అని సవాలు చేశారు.ఇటీవల ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఒక్క రోజు నిరహార దీక్షకు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సైతం పునుకోగా పోలీసులు అడ్డుకున్నారు.దిన్ని కాంగ్రెస్ వర్గీయులు ఉనికి కోసం ఆరాటపడుతున్నారని ఎదురు సమాధానం ఇచ్చారు.వారం రోజుల వ్యవధిలో ఆర్మూర్,బాల్కొండ నియోజక వర్గాలలో ప్రతి పక్షం వర్సెస్ పాలక పక్షం అనే రీతిలో వ్యవహారం కొనసాగిస్తూ అధికార పక్షం నవ్వుల పాలవుతుంది.ఇచ్చిన హామీలను అమలు పరచాలని లేని పక్షం లో ప్రతి పక్షంగా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

# బిజినెస్

## ఈవీ యూజర్లకు హ్యుందాయ్ గుడ్‌న్యూస్- ఇక చార్జింగ్ టెన్షన్ లేదు



ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎంఐఎల్) నేడు కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) వినియోగదారుల కోసం తమ 'మైహ్యుందాయ్' యాప్ ద్వారా 30,000కు పైగా చార్జింగ్ పాయింట్లను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. దీంతో ఒకే ప్లాట్‌ఫామ్‌పై లభించే భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఈవీ చార్జింగ్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా ఇది నిలిచింది.ప్రముఖ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు (జూాం), సర్వీస్ ప్రొవైడర్లతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఈ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేసినట్లు కంపెనీ తెలిపింది. విశేషమేమిటంటే, ఈ నెట్‌వర్క్ కేవలం హ్యుందాయ్ కార్లకే పరిమితం కాకుండా అన్ని బ్రాండ్ల ఎలక్ట్రిక్ వాహనాలకు అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా సమీపంలోని చార్జింగ్ స్టేషన్లను గుర్తించడం, వాటికి నావిగేట్ చేయడం, ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవడం, డిజిటల్ పద్ధతిలో చెల్లింపులు జరపడం వంటివి సులభంగా చేసుకోవచ్చు. ఈ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా సగటున 25 కిలోమీటర్ల పరిధిలో ఒక చార్జింగ్ స్టేషన్ అందుబాటులో ఉంటుందని హ్యుందాయ్ పేర్కొంది. ఢిల్లీ-జైపూర్, ముంబై-పూణే-బెంగళూరు, హైదరాబాద్-కర్నూలు-బెంగళూరు వంటి ప్రధాన హైవే కారిడార్లలో కూడా ఈ సౌకర్యం విస్తరించింది. ఈ సందర్భంగా హెచ్‌ఎంఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ తరుణ్ గర్గ్ మాట్లాడుతూ.. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడంలో చార్జింగ్ మౌలిక సదుపాయాలు చాలా కీలకమని అన్నారు. "మైహ్యుందాయ్ యాప్‌లో 30,000కు పైగా చార్జింగ్ పాయింట్లను ఏకీకృతం చేయడం ద్వారా, ఈవీ యూజర్లకు దేశంలోని అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకదానిని అందిస్తున్నాము. ఈ ప్లాట్‌ఫామ్‌ను అన్ని బ్రాండ్ల ఈవీ యజమానులకు అందుబాటులో ఉంచడం ద్వారా, భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి మా నిబద్ధతను చాటుతున్నాం" అని ఆయన వివరించారు.

# 18 నెలల్లో 50-60 కొత్త విమానాలు

**అబుదాబి:**

ఎయిర్ ఇండియా గ్రూప్ చేతికి రానున్న కాలంలో భారీ సంఖ్యలో విమానాలు అందనున్నాయి. వచ్చే 18 నెలల్లో 50 నుంచి 60 కొత్త విమానాలను అందుకునే అవకాశం ఉందని ఎయిర్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చైర్మన్ నిపుణ్ అగర్వాల్ వెల్లడించారు. విమానయాన రంగం ఊహించని అనేక క్లిష్ట పరిస్థితుల ప్రభావానికి గురైనప్పటికీ సంస్థ పరివర్తన కార్యక్రమం మాత్రం సజావుగా సాగుతోందన్నారు. నష్టాలతో కొట్టుమిటాడుతున్న ఎయిర్ ఇండియాను 2022 జనవరిలో టాటా గ్రూప్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ విమానయాన సంస్థ భారీ పరివర్తన ప్రణాళికను అమలు చేస్తోంది. గత కొన్నేళ్ల కాలంలో తాము ఎన్నో విషయాలను నేర్చుకున్నామని, ఇదొక సంక్లిష్టమైన, సవాలుతో కూడుకున్న ప్రాజెక్టు అని అగర్వాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులతో సప్లయ్ చెయిన్ సమస్యలతో పాటు గగనతల సమస్యలు, ఇంధన ధరల్లో అస్థిరత, భౌగోళిక రాజకీయ సమస్యలు వంటివి ఎదురయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద 290కి పైగా విమానాలున్నాయని అగర్వాల్ చెప్పారు.

**-10 శాతం విమానాలే డెలివరీ:**

కాగా సంస్థ ఐదేళ్ల పరివర్తన ప్రణాళికను చేపట్టగా.. విమానాల ఆధునికీకరణ, ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్) కార్యకలాపాలలో పెట్టుబడులతో సహా అన్ని పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతు న్నాయని నిపుణ్ అగర్వాల్ తెలిపారు. ఎయిర్ ఇండియా గ్రూప్ దాదాపు 600 విమానాలకు ఆర్డర్లు ఇవ్వగా.. అందులో 10 శాతం కన్నా తక్కువ విమానాలే ఇప్పటి వరకు డెలివరీ అయ్యాయి. మిగతా విమానాలు వచ్చే దశాబ్దం మధ్య కాలం వరకు డెలివరీ కానున్నాయి. వచ్చే ఏడు నుంచి ఎనిమిదేళ్లలో ఏడాదికి 50 నుంచి 60 విమానాలను తాము సమకూర్చుకోనున్నామని అగర్వాల్ తెలిపారు. ఈ ఏడాది చివరి నుంచి విమానాల డెలివరీల్లో వేగం పుంజుకుంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏటా దాదాపు 10-15 వైడ్ బాడీ, 45-50 న్యారో బాడీ విమానాలు వస్తాయన్నారు. వచ్చే 18 నెలల్లో 50-60 విమానాలు గ్రూప్‌నకు అందుతాయని చెప్పారు. వచ్చే మార్చి నాటికి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన అన్ని విమానాలను ఒకే శ్రేణిలోకి మార్చే రెట్రోఫిటింగ్‌ను పూర్తి చేసే అవకాశం ఉందన్నారు.




# పెరిగిన వేతనంలో సగం క్యాష్ రూపంలో- యాక్సెంచర్ కొత్త విధానం!




ప్రముఖ ఐటీ సంస్థ యాక్సెంచర్ ఉద్యోగుల వేతన పెంపు విధానంలో కీలక మార్పులు చేసింది. ఇకపై ఉద్యోగులకు మంజూరయ్యే వేతన పెంపులో సగం మొత్తాన్ని బేసిక్ శాలరీలో కలపగా, మిగిలిన సగాన్ని ఒకేసారి నగదు రూపంలో చెల్లించనుంది. ఈ కొత్త విధానం జూన్ శాలరీ రివ్యూ నుంచి అమల్లోకి రానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో పాటు భారత్‌లోని సుమారు 3.5 లక్షల మంది ఉద్యోగులకు ఇది వర్తించనుంది. కొత్త విధానం ప్రకారం ఉద్యోగికి 3 శాతం వేతన పెంపు మంజూరైతే, అందులో 1.5 శాతం మాత్రమే బేసిక్ శాలరీలో కలుస్తుంది. మిగిలిన 1.5 శాతానికి సమానమైన మొత్తాన్ని జూన్‌లో ఒకేసారి నగదు రూపంలో చెల్లిస్తారు. దీంతో ఉద్యోగుల చేతికి వెంటనే కొంత అదనపు నగదు అందుతుందని, అదే సమయంలో ఎక్కువ మంది ఉద్యోగులకు బేసిక్ పే పెంపు అవకాశం కల్పించవచ్చని సంస్థ అంతర్గత మెమోలో పేర్కొంది. గతేడాది ఒకే హోదాలో కొనసాగిన ఉద్యోగుల్లో కొంత మందికే వేతన పెంపు ఇచ్చిన యాక్సెంచర్, ఈసారి పెంపును రెండు భాగాలుగా విభజించడం ద్వారా అర్హుల సంఖ్యను పెంచినట్లు తెలిపింది. అయితే ప్రమోషన్‌తో వచ్చే వేతన పెంపు విషయంలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.

# క్రీడలు

## లార్డ్స్‌లో పరుగులు చేయకపోయినా కోహ్లీ స్థాయి తగ్గదు: ఇర్ఫాన్ పఠాన్

**ఇంటర్నెట్ డెస్క్:**

ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానంలో పరుగులు చేశాడా? లేదా? అన్నదానితో భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ గొప్పతనాన్ని కొలవలేమని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఇంగ్లండ్‌తో చివరి వన్డేలో కోహ్లీ అర్ధశతకం చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ క్రికెట్‌లో కోహ్లీ ఇప్పటికే తన స్థాయిని నిరూపించుకున్నాడని, అతడి తాజా ఇన్నింగ్స్‌ను ఒక వేదికతో ఎందుకు పోలుస్తున్నారో అర్థం కావడం లేదని అన్నాడు. లార్డ్స్ మైదానంలో పరుగులు చేయడాన్ని ప్రత్యేకంగా చూడటంపై ఇర్ఫాన్ పఠాన్ ప్రశ్నలు లేవనెత్తాడు. లార్డ్స్‌లో పరుగులు చేయడం ఎందుకు అంత ముఖ్యంగా భావిస్తారో నాకు ఎప్పుడూ అర్థం కాదు. విరాట్ ప్రపంచంలోని ప్రతి మూలలో ఉన్న స్టేడియాల్లో పరుగులు చేశాడు. లార్డ్స్‌లో అర్ధశతకం చేయకపోతే అతడి స్థాయి తగ్గిపోతుందా? అసలు లేదు కదా. భారత క్రికెట్ అభిమానుల దృష్టిలోనూ అతడి విలువ మారదు. విరాట్ కోహ్లీ ఒక మాస్టర్.. పరుగుల దాహం తీరని ఓ వీరుడు. అతను ఎప్పటికీ మాస్టరే' అని పఠాన్ వెల్లడించాడు.

**-పరిస్థితికి తగ్గట్టు ఆడాడు..**

లక్ష్య ఛేదనలో కోహ్లీ చూపించిన పరిణతిని కూడా పఠాన్ ప్రశంసించాడు. 'ఈ మ్యాచ్‌లో కోహ్లీ బ్యాటింగ్ తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. 45 పరుగుల దశకు చేరుకున్న తర్వాత రన్‌రేట్ పెరుగుతోందని గుర్తించి ఆట వేగాన్ని పెంచాల్సిన అవసరాన్ని అర్థం చేసుకున్నాడు. కోహ్లీ ఇంకొంత సేపు క్రీజులో ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేదేమో' అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు.




## యమాల్ విజయం వెనుక నానమ్మ త్యాగం- కష్టాల నుంచి ప్రపంచ స్టార్‌గా..!

**ఇంటర్నెట్ డెస్క్:**

లామినె యమాల్.. ఫిఫా ప్రపంచ కప్ 2026లో స్పెయిన్ తరఫున చేసింది ఒక్కటే గోల్.. కానీ అతడి పేరు ఇప్పటికీ మార్మోగిపోతోంది. 18 ఏళ్లకే ఫిఫా కప్ నెగ్గిన జట్టులో సభ్యుడిగా నిలిచి రికార్డు నెలకొల్పాడు. ఫుట్‌బాల్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తోన్న ఈ యువ స్టార్ యమాల్.. తన విజయం వెనుక ఉన్న తన కుటుంబ త్యాగాలను గుర్తు చేసుకున్నాడు. బార్సిలోనా తరఫున మెరుపులు మెరిపిస్తూ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న ఈ స్పెయిన్ ఆటగాడు.. తన ఎదుగుదల వెనుక నానమ్మ ఫాతిమా చేసిన పోరాటాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించాడు. చిన్నతనంలో ఎదుర్కొన్న కష్టాలు, కుటుంబం పడిన ఇబ్బందులు తనను మరింత బలంగా తీర్చిదిద్దాయని యమాల్ తెలిపాడు. నాకు అప్పుడు మూడేళ్లు. మా నానమ్మ ఫాతిమా.. మొరాకో నుంచి స్పెయిన్‌కు వలస వచ్చారు. ఒంటరిగా మా కుటుంబాన్ని మొత్తం ఆమె చూసుకునేవారు. రేయింబవళ్లు కష్టపడి మమ్మల్ని పోషించారు. మా భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేశారు. మా నాన్న, ఆయన సోదరి మొరాకోలో ఉండగా వారిని స్పెయిన్‌కు తీసుకురావడానికి డబ్బు కూడబెట్టింది' అని యమాల్ తెలిపాడు. ప్రస్తుతం బార్సిలోనా జెర్సీలో ప్రపంచ ఫుట్‌బాల్‌ను ఆకర్షిస్తున్న యమాల్ చిన్నతనం మాత్రం అంత సులభంగా సాగలేదు. కాటలోనియాలోని రొకాఫోండా అనే ప్రాంతంలో సాధారణ కుటుంబంలో పెరిగాడు. ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని తన గుర్తింపుగా భావించే యమాల్.. గోల్ చేసిన ప్రతిసారీ ఓ ప్రత్యేక సంజ్ఞ ద్వారా అక్కడి పోస్టల్ కోడ్‌ను గుర్తు చేసుకుంటాడు.

**-ఎన్నో ఇబ్బందులు పడి..**

యమాల్ తల్లి ఈక్వటోరియల్ గినీ. యమాల్‌కు మూడేళ్ల వయసు ఉన్నప్పుడే భర్తతో విడిపోయింది. తల్లితోనే ఉండే యమాల్.. అప్పుడప్పుడు తండ్రి కోసం కాటాలోనియా వెళ్తుండేవాడు. ఆమె వెయిట్రెస్‌గా పనిచేసేవారు. 'మా అమ్మతో గడిపే సమయం చాలా తక్కువ. కానీ రాత్రిపూట ఎంత లేటైనా మా కోసం భోజనం సిద్ధం చేసేది. స్కూల్‌కు వెళ్లడం, ఇంటికి రావడం, మళ్లీ ట్రైనింగ్‌కు వెళ్లడమే నా దినచర్య. ఎప్పుడో రాత్రికి మా అమ్మను చూసేవాడిని' అని యమాల్ ఓ సందర్భంలో చెప్పాడు.

**-అదే అసలైన విజయం**

బార్సిలోనా అకాడమీ లా మాసియా నుంచి వచ్చిన యమాల్ కేవలం 15 ఏళ్ల వయసులోనే జాతీయ జట్టులోకి అడుగుపెట్టాడు. ఇప్పుడు ప్రపంచంలోని అత్యుత్తమ యువ ఆటగాళ్లలో ఒకడిగా నిలిచినా, తనకు నిజమైన ఆనందం కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండటమేనని చెబుతున్నాడు. 'మా అమ్మ సంతోషంగా ఉండటం చూస్తున్నా. నా తమ్ముడు నేను పొందలేని బాల్యాన్ని అనుభవించడం చూస్తున్నా. అదే నాకు అత్యంత ఆనందం. మా నాన్న ప్రశాంతంగా ఉండటం, నాన్నమ్మ తన ఇంట్లో సంతోషంగా ఉండటం... ఒక పిల్లవాడు తన కుటుంబం కోసం ఇంతకంటే గొప్పగా ఏం కోరుకోగలడు. ఎన్ని కష్టాలు వచ్చినా వాటినే బలంగా మార్చుకున్నా. నా తల్లిదండ్రులు, మా నానమ్మకు ఎప్పటికీ రుణపడి ఉంటా' అంటూ యమాల్ భావోద్వేగానికి గురయ్యాడు.




## ఫిఫా ట్రోఫీ వేడుక: వివాదాస్పదంగా అర్జెంటీనా ప్లేయర్ల తీరు!




**ఇంటర్నెట్ డెస్క్:**

ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఓటమి అనంతరం అర్జెంటీనా ఆటగాళ్ల ప్రవర్తన తీవ్ర చర్చకు దారితీసింది. ఛాంపియన్‌గా నిలిచిన స్పెయిన్ ట్రోఫీ అందుకుంటున్న సమయంలో అర్జెంటీనా ఆటగాళ్లు వెనక్కి తిరిగి నిలబడటంపై ఫుట్‌బాల్ వర్గాలు మండిపడుతున్నాయి. రన్నరప్ జట్టుకు ఉండాల్సిన క్రీడాస్ఫూర్తి కనిపించలేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్పెయిన్ కనబరిచిన ప్రదర్శనకు చప్పట్లతో శుభాకాంక్షలు కూడా చెప్పకుండా.. మెస్సి సేన ఏమీ పట్టనట్టు ఉండటం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.సిల్వర్ మెడల్స్ అందుకున్న తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లు మైదానంలోనే ఉండి కొత్త ఛాంపియన్లకు చప్పట్లతో అభినందనలు తెలపలేదు. అర్జెంటీనా రన్నర్ పతకాలు అందుకుంటున్న సమయంలో స్పెయిన్ ఆటగాళ్లు గౌరవం చూపించినప్పటికీ.. మెస్సితో పాటు అతని సహచరులు పక్కకు వెళ్లిపోయారు. స్పెయిన్ ట్రోఫీ అందుకునే సమయంలో గార్డ్ ఆఫ్ ఆనర్ ఇవ్వకపోవడం కూడా విమర్శలకు దారితీసింది. ఇక టోర్నీలో అత్యుత్తమ ఆటగాడికి ఇచ్చే గోల్డెన్ బాల్ అవార్డును స్పెయిన్ మిడ్‌ఫీల్డర్ రోడ్రి అందుకుంటున్న సమయంలో అర్జెంటీనా అభిమానులు స్టేడియంలో మెస్సి పేరును నినదించడం కూడా మరో చర్చకు కారణమైంది.

**-క్రీడాస్ఫూర్తే లేదు..**

అర్జెంటీనా తీరుపై ప్రముఖ వ్యాఖ్యాత అడ్రియన్ డర్హామ్ తీవ్ర విమర్శలు చేశాడు. 'ఇందులో ఏమాత్రం క్లాస్ కనిపించలేదు. అర్జెంటీనా తీరు పూర్తిగా నిరాశపరిచింది. రోడ్రి ఉత్తమ ఆటగాడి అవార్డు అందుకుంటున్న సమయంలో కూడా మెస్సి పేరుతో నినాదాలు చేయడం, ఓటమిని అంగీకరించలేకపోతున్నారనే భావన కలిగించింది. టోర్నీలో అర్జెంటీనాకే అనేక నిర్ణయాలు అనుకూలంగా వచ్చాయి. కానీ స్పెయిన్ వాటన్నింటినీ తిప్పి కొట్టింది' అని వ్యాఖ్యానించాడు.

## విజయ్ చివరి సినిమాకు రికార్డు స్థాయి క్రేజ్

# అడ్వాన్స్ బుకింగ్స్‌లో ప్రభంజనం

దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'జన నాయగన్' చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జులై 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం, అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది గంటల్లోనే దేశవ్యాప్తంగా తొలి రోజుకు గాను రూ. 10.60 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో ప్రవేశించడానికి ముందు విజయ్ నటించిన చివరి చిత్రం ఇదే కావడం విశేషం. వివిధ కారణాల వల్ల ఈ సినిమా విడుదల ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో విడుదలవుతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా వాస్తవానికి సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా సుమారు ఏడు నెలల పాటు వాయిదా పడింది. అయినప్పటికీ, విజయ్ స్టార్ పవర్‌తో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవు తున్నాయి. ఆదివారం ఉదయం నాటికి దేశవ్యాప్తంగా 4,314 షోలకు గాను 4.35 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఇందులో తమిళనాడులో రూ. 4.87 కోట్లు, కర్ణాటకలో రూ. 3.04 కోట్లు, కేరళలో రూ. 1.69 కోట్ల మేర అడ్వాన్స్ బుకింగ్స్ నమోదయ్యాయి. ఒక్క చెన్నైలోనే 86 శాతం ఆక్యుపెన్సీతో రూ. 1.18 కోట్లు వసూలయ్యాయి. హైదరాబాద్, కోయంబత్తూర్, కొచ్చి వంటి నగరాల్లోనూ ఈ చిత్రానికి విశేష స్పందన లభిస్తోంది. మొత్తం బుకింగ్స్‌లో తమిళ వెర్షన్ వాటా (రూ. 10.17 కోట్లు)తో ఉండగా, తెలుగు వెర్షన్ ద్వారా రూ. 42.21 లక్షల వసూళ్లు వచ్చాయి. బుకింగ్స్ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించగా, బాబీ డియోల్, ప్రకాశ్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రియమణి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రం, ఈ ఏడాది కోలీవుడ్‌లో అతిపెద్ద ఓపెనింగ్స్ సాధించే చిత్రాలలో ఒకటిగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.





# ఓటీటీ తెరపైకి మలయాళ ఫాంటసీ హారర్ థ్రిల్లర్!

మలయాళ ఇండస్ట్రీ నుంచి ఒక హారర్ థ్రిల్లర్ వస్తుందంటే చాలు, ఆ సమయం కోసం ఓటీటీ ప్రేక్షకులు వేయికళ్లతో వెయిట్ చేస్తుంటారు. హారర్ కి ఫాంటసీ తోడైతే ఇక ఆ ఉత్సాహమే వేరని చెప్పాలి. అలాంటి ఏ సినిమా కోసమైతే ఓటీటీ ఆడియన్స్ కొంతకాలంగా వెయిట్ చేస్తున్నారో, ఆ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి అడుగుపెట్టడానికి రెడీ అవుతోంది. ఆ మలయాళ సినిమా పేరే 'ది సీక్రెట్ ఆఫ్ కళింగ'. ధ్యాన్ శ్రీనివాసన్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి, సనీష్ ఉన్నికృష్ణన్ దర్శకత్వం వహించాడు.సాధారణంగా హారర్ సినిమాలకు సస్పెన్స్ తోడవుతూ ఉంటుంది. కొన్ని కథల్లో హారర్ తో కామెడీ జోడీ కడుతుంది. ఇక అప్పుడప్పుడు మిస్టరీ కనెక్ట్ అవుతుంటుంది. అయితే ఈ సారి అందుకు భిన్నంగా హారర్ కి ఫాంటసీ తోడైంది. దాంతో ఈ కంటెంట్ అందరిలో మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. జూన్ 18వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ఈ నెల 24వ తేదీ నుంచి 'సన్ నెక్స్ట్'లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. 'ఐరా' బ్యానర్ పై ఈ సినిమాను నిర్మించారు. నిర్మాణ విలువల పరంగా ఈ సినిమా మంచి మార్కులను కొట్టేసింది. విమల్ జిత్ విజయన్ అందించిన నేపథ్య సంగీతం, ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళ్లిందనే టాక్ వచ్చింది. ఆశ్రిత్ సంతోష్ అందించిన ఫొటోగ్రఫీ కూడా ప్రశంసలు అందుకుంది. ఇక స్క్రీన్ ప్లే వైపు నుంచి కూడా ఈ కంటెంట్ శభాష్ అనిపించుకుంది. ముఖ్యమైన పాత్రలలో మాళవిక మీనన్ .. అల్తాఫ్ సలీమ్ .. రియాజ్ ఖాన్ .. మెరీనా మైఖేల్ నటించారు. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమాకి ఒక రేంజ్ లో రెస్పాన్స్ రావడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## బిగ్‌బాస్ అభిమానులకు శుభవార్త

# సెప్టెంబరులో కొత్త సీజన్

బిగ్‌బాస్ అభిమానులకు జియోస్టార్ శుభవార్త చెప్పింది. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో బిగ్‌బాస్ కొత్త సీజన్లు సెప్టెంబరులో ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని జియోస్టార్ అధికారికంగా ప్రకటించింది. హిందీ బిగ్‌బాస్‌కు సల్మాన్ ఖాన్, తెలుగులో నాగార్జున, తమిళంలో విజయ్ సేతుపతి, కన్నడలో కిచ్చా సుదీప్, మలయాళంలో మోహన్‌లాల్, బెంగాలీకి సౌరవ్ గంగూలీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ ప్రయాణం, ప్రేక్షకాదరణ, సాంస్కృతిక ప్రభావం, బ్రాండ్‌లకు ఈ షో అందించిన అవకాశాలపై 'ఇండియాస్ బిగ్ రియాలిటీ' పేరుతో జియోస్టార్ ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేసింది. గత రెండు దశాబ్దాలుగా బిగ్‌బాస్ ప్రతి సీజన్‌తో మరింత ప్రజాదరణ పొందుతోందని జియోస్టార్ ప్రతినిధులు తెలిపారు. ఈసారి ఒకేసారి ఆరు భాషల్లో కొత్త సీజన్లు ప్రారంభం కావడం షో చరిత్రలోనే అతిపెద్ద వేడుకగా నిలవనుందని పేర్కొన్నారు.




# మీ సినిమాలో నటించడానికి నేను రెడీ- రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిక్వెస్ట్



భారత బ్యాడ్మింటన్ స్టార్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి అంతర్జాతీయ వేదికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయడం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి చారిత్రక ఘనతను అందుకుంది. నిన్న జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఆమె జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి క్రీడాకారిణి అకనే యమగూచిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో సింధు 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో జపాన్ ఓపెన్ గెలిచిన మొట్టమొదటి భారతీయ షట్లర్‌గా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత ఆమె సోషల్ మీడియాలో చేసిన ఒక వ్యాఖ్య క్రీడా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సింధు అద్భుత విజయంపై స్పందించిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. "ఇది నిజమైన ఛాంపియన్ కంబ్యాక్. నీ అద్భుత విజయానికి శుభాకాంక్షలు సింధు. దేశం మొత్తం నిన్ను చూసి గర్విస్తోంది" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాజమౌళి ప్రశంసలకు సింధు అంతే ఆసక్తిక రంగా, చమత్కా రంగా స్పందించింది.రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన సింధు, ఆయన దర్శకత్వంలో రాబోతున్న 'వారణాసి' చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె రాజమౌళికి ఒక సరదా ఆఫర్ ఇచ్చింది. "భవిష్యత్తులో మీ కథల్లో ఎప్పుడైనా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర అవసరమైతే, ఓ 'కొత్త నటి'గా మారడానికి నేను సంతోషంగా సిద్ధంగా ఉన్నాను" అంటూ ట్వీట్ చేసింది. ఈ ఊహించని ఆఫర్‌తో సింధు అందరి దృష్టిని ఆకర్షించింది.ప్రస్తుతం రాజమౌళి, సింధు మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు ఖాయమని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్రీడా మైదానంలో ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా తన చమత్కారంతో అందరినీ ఆకట్టుకుంటున్న సింధుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449